ఫామ్ అయిల్ సాగు....
రైతులకు భరోసా

○రైతు సత్యనారాయణ రావును ఆదర్శంగా తీసుకోవాలి

○మేలైన పద్ధతులతో అధిక దిగుబడులు
○మూడేళ్ల నుండి మొదలుకొని 30 ఏళ్ల వరకు దిగుబడి వస్తుంది
○భూసారాన్ని పరిరక్షిస్తూ గో ఆధారిత వ్యవసాయం కొనసాగించడం అభినందనీయం
○రైతులు పకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలి
○వరంగల్ జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాస్ రావు

వర్ధన్నపేట ప్రతినిధి, ఫిబ్రవరి 26,తరంగాలు :ఫామ్ అయిల్ పంట సాగుచేస్తున్నమంటే పాడి గేదేను పెంచడం లాటిందని, అయిల్ ఫామ్ సాగు రైతులకు భరోసా కలిపిస్తుందని వరంగల్ జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాస్రావు అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ఎమ్మార్పీబీ బ్రెర్మన్, డా.తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు అయిల్ ఫామ్ క్షేత్రంలో రైతులకు తక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇల్లంద రైతు అయిల్ ఫామ్ ను క్షేత్రస్థాయిలో వర్ధన్న రైతులతో సందర్శించిన అనంతరం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా అయిల్ ఫామ్ లో అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు.నీళ్లు అధికంగా పెట్టడం వల్ల పంటను రైతులు నష్ట పోయే ప్రమాదం ఉందన్నారు.రోజుకు 200 లీటర్ల నీళ్లు ఇస్తే సరిపోతుంది దన్నారు. ఉద్యాన పంటల్లో ఒకటైన అయిల్ ఫామ్ సాగు జిల్లాలో 7 వేల ఎకరాల్లో సాగవుతోందని వెల్లడించారు. మండలంలో 9వందల ఎకరాల్లో పంట సాగువుతందని తెలిపారు.మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా అయిల్ ఫామ్ లో అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు వరంగల్ జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసరావు. తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ పంట దిగుబడి సాధించే దిశగా రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, సస్యరక్షణ చర్యలు, గో ఆధారిత ఎరువు తయారీ తదితర అంశాలపై రైతులకు వివరించారు. అయిల్ ఫామ్ నాటిన మూడేళ్ల నుండి మొదలుకొని 30 ఏళ్ల వరకు దిగుబడిను తీసుకోవచ్చని శ్రీనివాసరావు వెల్లడించారు. ఎకరాకు 10 టన్నుల దిగుబడి వస్తుందన్న ఆయన అయిల్ ఫామ్ సాగులో మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధిస్తున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో అయిల్ ఫామ్ సాగు కు మరింత ఆదరణ పెరగనున్నట్లు ఈ సందర్భంగా శ్రీనివాస రావు స్పష్టం చేశారు.అధునిక రసాయన ఎరువులు పక్కనపెట్టి.... సత్యనారాయణ సేంద్రీయ... గో ఆధారిత వ్యవసాయానికి నాంది పలికారు. భూసారాన్ని పరిరక్షిస్తూ గో ఆధారిత వ్యవసాయం కొనసాగించడం అభినందనీయమన్నారు.

రైతు తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ నేను యూట్యూబ్లో అయిల్ ఫామ్ సాగు గురించి చూసి నాకున్న నాలుగు ఎకరాలలో మూడు సంవత్సరాల క్రితం అయిల్ ఫామ్ మొక్కలు నాటడం జరిగిందన్నారు. అయితే నేను అయిల్ ఫామ్ సాగు మొదలుపెట్టినప్పుడు నన్ను కొంతమంది అపహస్యం చేశారని, అయినా నేను వెనకడుగు వేయలేదని అన్నారు. అంతేకాకుండా రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులు మాత్రమే వినియోగిస్తున్నానని తెలిపారు.అయిల్ ఫామ్ మొక్క ఒకసారి నాటితే 30 ఏళ్ల వరకు దిగుబడిస్తుందని . పశు పులఎరువు,సహజ సిద్ధ ఎరువులు వాడాలని సెప్తారు .తను మూడు సంవత్సరాలుగా అయిల్ ఫామ్ సాగు కోసం చేసిన మెలకువలను రైతులకు క్షుణ్ణంగా వివరించారు.

అదేవిధంగా అయిల్ ఫామ్ లో కూలీలకు కొరత ఉందనని ఒక ఎకరానికి సికరంగా 10 టన్నుల దిగుబడి వస్తుందని రైతులతో తన అనుభావలను పంచుకున్నారు.

మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ రైతు తక్కళ్లపల్లి సత్యనారాయణ రావు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమన్నారు.ముఖ్యంగా దుక్కిలో వేసే డీఏపీ వంటి ఎరువులు మోతాదుకు మించి వేయడం వల్ల గాలి, నీరు కాలుష్యమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు.యూరియా వాడకం తగ్గించడం, సేంద్రియ ఎరువుల వాడకం, పంట సాగులో తీసుకోవలసిన మెళకువలు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇల్లంద గ్రామ సర్పంచ్ జీకి సాంబయ్య,ఉపసర్పంచ్ భొమ్మ శ్యామ్

యాదగిరి ,నార్లు మెంబర్లు, మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ ,మండల ఉద్యానవన అధికారి రాకేశ్ ,రామ్ చరణ్ అయిల్ ఇండస్ట్రీస్ సతీష్ నారాయణ రైతులు,తదితరులు పాల్గొన్నారు.